# పరువు

కుప్పాల వెంకట సుబ్బారావు




ఆ రోజేదో శలవు రోజు.

మధ్యాహ్నం పూట ...

ఎండ పెళ పెళా కాస్తూంది బయట. లోపల గదిలో శ్రీహరిరావు ఏదో మేగజైను చదువుకోవడంలో లీనమై వున్నాడు.

అప్పుడొచ్చింది భ్రమరాంబ. ఇల్లు కాస్త ఎత్తైన ప్రదేశంలో వుండటం వల్ల, వీధిలోంచి రావాలంటే పది పదిహేను మెట్లెక్కి రావాలి.

అసలే భారీ కాయమూ ... మెట్లెక్కి రావడమూ...అందునా ఒకటే మని ఎండ...

భ్రమరాంబ గదిలోకి అడుగు పెట్టేటప్పటికి ఆమెని చాల నీరసం ఆవహించింది. కొద్దిగా ఆయాసమూ, చిన్నగా ఒగర్పు కూడానూ.

అయితే ప్రస్తుతం భ్రమరాంబను అవేవీ బాధిస్తున్న దాఖలాలు లేవు.

శ్రీహరిరావు ప్రక్కన స్టూలు మీద తన కాయాన్ని జేరవేసి "ఇంకేముంది! మన పరువు పోయింది!..." అంది ఆవిడ.

కాస్త బొంగురు గొంతు ఆవిడది.

ఈ హఠాత్సంఘటనకి, ప్రక్కనేదో బాంబు ప్రేలినట్టు జడుసుకున్నాడు శ్రీహరిరావు. కుర్చీలోంచి పడబోయి తమాయించుకొని, "ఏమిటి? ప్రాణం పోయిందా?!" అన్నాడు కంగారుగా.

"ఖర్మ! ... అంతకంటే విలువైంది పరువు ... పరువు పోయింది" అంది భ్రమరాంబ.

శ్రీహరిరావు కాస్త తేరుకొని, "కాస్త వివరంగా చెప్పవోయ్" అన్నాడు.

"ఆరు నెలలయి మీరు 'మిక్సర్' కొందాం కొందాం అని మురిపిస్తూ వస్తున్నారా! నేనేమో ఇరుగు పొరుగు వీధులక్కూడా చెప్పేశానా ఇలా మేం 'మిక్సర్' కొనబోతున్నాం అని! ఊళ్ళో వాళ్ళందరూ కొనుక్కున్నారుగాని మనం మాత్రం కొనకపోతిమి! ఈ రోజు చివరకి అప్పలమ్మ వాళ్ళు గూడ కొనేశారు. ఇంకెందుకు మనం బ్రతుకు బ్రతికి!" అంది భ్రమరాంబ.

శ్రీహరిరావుకి గొంతులో వెలక్కాయ అడ్డం పడ్డట్టయ్యింది.

* * *

తనను భ్రమరాంబ పెళ్ళాడిన తొలి రోజులవి ...

భ్రమరాంబ అప్పుడు సన్నగా, రివటలా బావుండేది. గొంతు గూడ బొంగురుగా వుండేది గాదు.

"మీకో సంగతి చెబుతా! జడుసుకోకుండా వుంటారా!" అంది.

శ్రీహరిరావు తలూపేడు.

"మన పెళ్ళికి ముందే నేనో అబ్బాయిని ప్రేమించేను" అంది.

ముందైతే జడుసుకోనన్నాడుగాని, తీరా చెప్పేక జడిచేసుకున్నాడు శ్రీహరిరావు.

అప్పుడామె కిలకిలా నవ్వింది. అప్పట్లో ఆమె అలాగే నవ్వేది.

నవ్వి, "ఆ అబ్బాయి మరెవరో కాదు, మీరే!" అంది.

శ్రీహరిరావు కొద్ది కొద్దిగా తేరుకుంటుంటే, తమ ఇంటి ముందుగా రోజూ అతను కాలేజీకి వెళ్తున్నప్పుడు తమ కిటికీలోంచి ఎలా తొంగి తొంగి చూచేదో, 'అతనే నీ కాబోయే మొగుడు' అని తన తల్లి తననెలా పూరిస్తుండేదో, ఆ వివరాలు చెప్పింది.

ఆ దెబ్బతో ... తమది పెద్దలు కుదిర్చిన వివాహమే అయినా ప్రేమ వివాహంగానే భావించుకొని, శ్రీహరిరావు భ్రమరాంబని ఆ రోజు నుంచి ప్రేమించడం మొదలు పెట్టేడు.

పెళ్ళైన కొద్ది రోజులకే, శ్రీహరిరావుకి వూళ్ళో ఉద్యోగ మొచ్చింది. అప్పుడందరూ అదంతా భ్రమరాంభ అదృష్టమే అన్నారు కూడాను!

# ప రు వు

ఆ విధంగా తను క్రొత్త ఉద్యోగంలో చేరి, క్రొత్త వూళ్ళో, క్రొత్త పెళ్ళాంతో, క్రొత్త కాపురం పెట్టబోతున్నప్పుడు, కూతుర్ని సాగనంపుతూ, భ్రమరాంబ గారి అమ్మగారు శ్రీహరిరావుని ప్రక్కకి పిలిచి, కొన్ని జాగ్రత్తలు చెప్పేరు.

"నాయనా శ్రీహరిరావూ! భ్రమరాంబ చిన్నప్పట్నించీ చాల గారాబంగా పెరిగిన పిల్ల, ఆమె అదృష్టం కొద్దీ, మీ అమ్మా వాళ్ళు నిన్నామె చేతుల్లో పెట్టేరు, తొలి నుంచీ ఆమె మాటకు ఎదురు చెబితే సహించడం అలవాటు కాలేదామెకి ముందుగా నేనీమాట చెబితే, నువ్వు తగిన జాగ్రత్తగా వుండగలవని మవ్వు నీ కాపురాన్ని పచ్చగా పదికాలాలపాటు చూచుకోగలవని చెబుతున్నాను నీకు నేను చేయగలిగిన సాయం ఇదొక్కటే!" అంది.

ఆమె చేసిన సాయానికి బిత్తరబోయి "థాంక్స్" చెప్పాడు శ్రీహరిరావు.

కొత్త కాపురం పెట్టీ పెట్టగానే, భ్రమరాంబ శ్రీహరిరావుని 'భర్త'గా చూడటం మొదలు పెట్టింది, భ్రమరాంబ ఉద్దేశ్యంలో భర్తంటె ఏమిటో తెలీక. శ్రీహరిరావు ఆమెని ప్రేమించబోయేవాడు. అయితే ఇప్పుడామె ప్రేమంతా స్టీలు పాత్రల మీదకీ, కళాయి గిన్నెల మీదకీ, డోర్ కర్టెన్ల మీదకీ, మంచాలు, కుర్చీల మీదకి మళ్ళిందాయె!

"ఇదెక్కడి గొడవోయ్" శ్రీహరిరావు.

"ఛీ.. మీకేం తెలీదు. ఒక్కసారి ఇరుగు పొరుగు ఇళ్ళకు వెళ్ళి చూచి రండి. ఒక్కొక్కళ్ళ ఇళ్ళలో ఎన్నెన్ని సామానులు... వస్తువులు వున్నాయో! ఇంటి నిండుగా సామాను లేకపోతే అదేం ఇల్లు చెప్పండి. ఇకనుంచీ మనం కూడ ఒక్కొక్క వస్తువే అమర్చుకోవాలి" అంది భ్రమరాంబ.

"ఇప్పుడు మనకేం తక్కువోయ్. మీ అమ్మగారి పుణ్యమాని మనకు కావల్సిన కంచాలు – మంచాలు వున్నాయి గదా!" శ్రీహరిరావు అమాయకంగా అన్నాడు.

"ఖర్మ! సామానంటే కంచాలూ గాసులూ కాదు. అవి ఏ అడుక్కుతినే వాడికైనా వుంటాయి."

"......" శ్రీహరిరావు

ఓ ఫైను నైటు– "మనం అర్జంటుగా రెండు స్టీలు బిందెలు కొనాలండీ" అంది సీరియస్సుగా భ్రమరాంబ.

"అర్ధరాత్రి బిందెల దరువేమిటోయ్!" శ్రీహరిరావు.

"మీకేం, అలాగే అంటారు పేరుకి పెద్ద ఎల్ డి. క్లార్కు, ఇంట్లో చూస్తే ఈగలు గూడ వుండవు. 'మీ ఇలేమిటి? ఇంత బోసిగా వుంది' అని ఇరుగు పొరుగు అంటూంటే తల తీసేసినట్టుగా వుంది" భ్ర రాంబ.

"సరే! స్టీలు బిందెలే గదా! ఈసారి పండక్కి మీ అమ్మగార్ని అడుగుదాంలే" శ్రీహరిరావు.

"అబ్బ! మీ కెంత ఆశో! ఎవరో ఇస్తే అది ముష్టి అవుతుందే తప్ప, మనం కొన్నటెలా అవుతుంది? మనం మన కష్టార్జితంతోనే సంపాయించుకోవాలి! అప్పుడే గొప్ప! అప్పుడే తృప్తి!" కనుబొమ ఎగరేసి ధీరోదాత్తంగా పలికింది భ్రమరాంబ.

భ్రమరాంబ అలా పలికినందుకు శ్రీహరిరావు న్యాయంగా ఆవేశం తెచ్చుకోవాలి!

కానీ ఆవేశం ఖరీదు మూడొందలు! అంచేతే ఆలోచనలో పడిపోయాడు శ్రీహరిరావు.

"అయినా ఇప్పుడు మనకి స్టీలుబిందెలెందుకో! ఎంచక్కా ఇత్తడి బిందెలున్నాయి గదా!" అన్నాడు.

అందుకు భ్రమరాంబ "ఇప్పుడు మన మున్నది ఏ యుగం?" అని తాపీగా ప్రశ్నించింది. ప్రశ్నించి "స్టీలు యుగం" అని ఆమే జవాబిచ్చింది ఇచ్చి, "స్టీలు యుగంలో వుంటూ చండాలంగా ఇత్తడి బిందెలు వాడుతామా!" అని తిరిగి క్వొశ్చన్ వేసింది వేసి, "అలా చేస్తే, ఇరుగుపొరుగు అందరూ మన ఇల్లు ఇలు అనరు పురావస్తుశాల అంటారు" అని దీర్ఘంతీసి భయపెట్టింది.

శ్రీహరిరావు కొంత కన్విన్స్ అయ్యాడు. ఇంకొంచెం ఓపికపడితే భ్రమరాంబ తనను పూర్తిగా కన్విన్స్ చేయగలదన్న సంగతి తేటతెల్లమై పోవడంతో, అంతదాకా తెచ్చుకునేకంటే, ఆస్టీలు బిందెలేవో కొనేయడమే మర్యాదగుంటుందని, నిర్ణయించుకొని, "నువ్వంత ముచ్చటపడుతున్నప్పుడు ఇక కాదనేదేముంది, అలాగేకానీ" అన్నాడు.

ఆ మాటతో మూడొందలు పోతే పోయాయిగానీ, "భర్తంటే మీరే!" అన్న భ్రమరాంబ కాంప్లిమెంటొకటి దొరికింది శ్రీహరిరావుకి

అయితే, ఈకాంప్లిమెంట్ వెనుక 'అంతంకాదిది ఆరంభం' అనుకథొకటి దాగుందని శ్రీహరిరావుకనుక్కోలేకపోయాడు.

ఆ కథాక్రమం బెట్టిదనిన ...

"ఏమండీ! ఈ రోజు మనింటికి గెస్టులొస్తున్నారు" అని వేడుకగా చెప్పిందో రోజా భ్రమరాంబ.

గెస్టులకి ఘోస్టులకీ తేడాతెలీని శ్రీహరిరావు ప్రత్యేకించి బాధపడలేదు.

ఆ సాయంత్రం భ్రమరాంబ చెప్పిన గెస్టులు రానేవచ్చారు.

"మీ ఇంట్లో స్టీలు బిందెలు గూడాలేవా!" అని మొన్నెప్పుడో ఆశ్చర్యపోయిన ప్రక్కింటి



**పవిత్ర రుద్రాక్ష**

1 నుండి 14 ముఖములుగల పవిత్ర రుద్రాక్షల వందనం, తులసి, పసుపుపచ్చ మరియు పలాభిరంగుల జపమాలలు, శిలాజిత్తు, గోరోచనం, దక్షిణావర్త శంఖము, అదృష్టమును కల్పించే శ్రేష్ఠమైన రాళ్ళు, లభించును. కోరినవారికి వరదిపట్టి పంపబడును. హిందీ లేక ఇంగ్లీషులో వ్రాయండి.

**Shree Jagdamba Bhawan**
**(A.M.) SONEPAT-131001.**





తయారుచేయువారు:
**శ్రీ గోల్డు కవరింగ్ వర్క్సు** Regd
P.B. No. 35. శ్రీ మహల్, మచిలీపట్నం, A. P.




నూతన యవ్వనం పొందండి. సంతానవంతులు కండి! చర్మ వ్యాధుల నుండి విముక్తులు కండి. హస్తప్రయోగముల వలన కలుగు నరముల బలహీనత, శీఘ్రస్ఖలనము, అంగము చిన్నదగుట అవసరకాలమందు అసంతృప్తి, సంతానము లేకపోవుట సమస్తచర్మవ్యాధులకు అద్భుత చికిత్స. పోస్టుద్వారా చికిత్సకలదు. ప్రతి ఆదివారము భీమవరం షణ్ముఖ లాడ్జి నందు ఉ.8 నుండి సా. 6-30 వరకు క్యాంపు కలదు.

**డా॥ డి. మార్కండేయులు**
ఆయుర్వేద భిషక్.
సెక్స్ అండ్ స్కిన్ స్పెషలిస్టు,
పార్కురోడ్డు, గుడివాడ, 521301.
ఫోన్స్: 522 & 540


## ప రు వు

పిన్ని, ఆవిడ అనుయాయులు భ్రమరాంబ చెప్పిన గెస్టులు.

"మొత్తానికి స్టీలుబిందెలు కొన్నారన్న మాట!" అని పిన్నిగారు అదోరకంగా ఆశ్చర్యపోతూంటే, భ్రమరాంబ లోపల్లోపల సంబరపడిపోతూ వాటిని ఏదుకాణంలో ఏతతరేటుకి కొన్నాదో వివరిస్తూన్నంతలో...

"అయ్యో...ఆ దిక్కుమాలిని దుకాణమే దొరికిందా మీకు! అక్కడంతా మోస మమ్మాయ్! అయ్యో అయ్యో ఎంత మోస పోయారు?! నిజం స్టీలువి వాడు చస్తే అమ్మడు. ఒక్కసారి తోమేవంటే పైస్టీలు పూతంతా వూడిపోయి ఇనుము బైట పడుతుంది. పడకపోతే వాటిని కోయించు కుంటాము" అందిపిన్ని మళ్ళీ, "అన్నట్టు ఈ మధ్య బొంబాయికి మాకు తెలిసినవాళ్ళు వెళ్తూంటే అక్కడనుంచొక చల్లగుత్తి తెప్పించాను. ఎంతబావుందో! రేపొస్తావు గదూ...మాద్దువుగాని. ఏమైనా బొంబాయి బొంబాయే మనూరుమనూరే! ఏమంటావు?" అంది పిన్ని.

"అంతేగా పిన్నీ..." భ్రమరాంబ.

అర్థరాత్రి – "ఇష్టంలేకపోతే ఇష్టం లేదని చెప్పాలిగాని, ఇనపబిందెలు కొని పెడతారా!" అని యథాప్రకారం తగులుకుంది భ్రమరాంబ

"ఇబోదిబో" శ్రీహరిరావు

ఆ తరువాత ఎన్నిసార్లు తోమినా పై పూత వూడనప్పటికీ, ఆ పై పూత ఎప్పుడో పారి వూడిపోయేదే!... అని తీర్మానించు కొంది భ్రమరాంబ అది వేరే కథ!

ఆ తరువాత జరిగిన కథలో, తను 'పిన్ని' చుట్టూ తిరుగుతూ, తనచుట్టూ శ్రీహరిరావుని త్రిప్పుకుంటూ ఇద్దరుపిల్లల్ని కనేసి శ్రీహరిరావుకి వేసెక్టమీ చేయించింది భ్రమరాంబ. అటకల మీదకి, అలమార్లలోకి చిన్నవీ చితకవీ బోలెడు సామానులు సంపాయించింది.

తనేమో కొంచెం ఒళ్ళు చేసింది. గొంతు కాస్త బొంగురు పోయింది.

"అందుకు కారణం పన్నస్వామానం మచ్చాడిపోసుకోవడమే" అంటాడు శ్రీహరి రావు.

"ఏం తెలివి శుద్ధ బుద్ధావతారమాయె

> **లౌక్యం**
>
> జంతువుని పట్టుకొని
> నోటితో చీల్చి
> రక్తాన్ని పీల్చి
> పచ్చిగా నమిలేస్తుంటే
> రాక్షసుడు;
> గొర్రెను కొని, పెంచి
> ఇతరులతో
> చంపించి
> వండించి
> పెట్టించుకొని తింటే
> నాగరికుడు.
>
> – రావి రంగారావు

తమరు. ప్రతి చిన్నదానికి పాఠాలు చెప్పి చెప్పి నా గొంతు యిలా అయింది" అంటుంది భ్రమరాంబ.

సరే... గొంతు గొడవాదిలేస్తే, మిగిలేది గోడల గొడవ

అందరిళ్లలోనూ కుర్చీలుంటాయి గాని, భ్రమరాంబగారింట్లో గోడకుర్చీలు కూడ వుంటాయి.

అదెలాగ అంటే...

ఎదురింటి అత్తగారు కొన్న లేటెస్ట్ మోడల్ సోఫాసెట్టు చూశాక, అలాంటి దొకటి తమ ఇంట్లో లేకపోతే ఇంటి పరువు నట్టేట్లో కలిసిపోతుందని తీర్మానించింది భ్రమరాంబ

"చాలే సంబడం! ప్రక్కింటి పిన్నిగారి దయింది. ఇక ఎదురింటి అత్తగారా! అత్తగారి అయనగారికి జీతంకంటే గీతం లావు! వాళ్ళకీ మనకీ పోలికేమిటి?" అని అనవకాలప్పుడు అత్తగారు చెప్పిన 'జాగ్రత్త' సంగతి మరిచిపోయి ఓ రోజు గట్టిగా కోపం చేసుకున్నాడు శ్రీహరిరావు.

ఫలితమేమిటంటిన ?!...

కొంపలో కన్నీటి కాలువలు... ఫేంటె త్తుకు వడవవలసి వచ్చింది మూడ్రోజులు. దానికితోడు 'మూగనోము'... 'మౌనవ్రతం' 'పొయ్యిలోపిల్లి' ... మూడో నాటికల్లా ఆత్మహత్య చేసుకోవాలన్న కోరిక పుట్టింది శ్రీహరిరావుకి.

ప్రాణంమీద తీపితో సోఫాసెట్టు కొన్నాడు శ్రీహరిరావు, పి. యఫ్ లోనుబెట్టి.

సోఫాసెట్టొచ్చేక, ఛైర్సుని వాల్సుకి హేంగ్ చేసింది భ్రమరాంబ.

ఏదో పనిమీద గోడనక్కకెళ్తే, ముక్కు పచ్చడయిందో రోజు శ్రీహరిరావుకి.

"ఒసేవ్ భ్రమరం. ఇంకా ఇవెందుకే ఇక్కడ! ఏ పాత సామానువాడికో ఇచ్చి దణ్ణం పెట్టేయక పోయావా ?" అన్నాడు.

"మీకేం బాబూ. మగమహారాజులు. వందరూపాయల కుర్చీ పన్నెండు రూపాయలైనా పడలేదు. మనసొమ్ము మనకళ్ళెదుటే పడివుంటుందని అవని చేసేను!" అంది భ్రమరం

ముక్కు వద్దంలో చూసుకోవడం తప్ప ఏంచేయులేక పోయాడు శ్రీహరిరావు.

ఆతరువాత కొద్దిరోజులకి, 'నా మొగుడు గొప్ప వాడుగదా అని భ్రమరాంబ అనుకుంటుందిగదా!' అన్నకక్కుర్తితో తనకు యు. డి. క్లర్క్ గా ప్రమోషన్ వచ్చిన సంగతి ఇంట్లో చెప్పాడు శ్రీహరిరావు

క్షణికమైన సుఖాన్ని కాశిస్తే జన్మంతా బాధపడటమంటే ఏమిటో ఆ తరువాతగాని అర్థమవలేదు శ్రీహరిరావుకి.

ఆ సంగతి అర్థమవడానికో పూటముందు జరిగిందేమంటే ...

మధ్యాహ్నంవేళ ... ఇంట్లో అక్కడ సామాను ఇక్కడ... ఇక్కడ సామాను అక్కడ ఒకటేపనిగా సర్దేస్తూ..."ఏమిటో ఆయనిప్పుడే యు డి. క్లార్కుగూడ అయ్యారు. కొంచెంజాస్తీ ఇలావుంది" అని భ్రమరాంబ ఆందోళన పడుతుండగా ఓ ఆగంతుకురాలు ఇంట్లో ప్రవేశించింది.

ఆవిడెవరో అర్థంగాక భ్రమరాంబ తేరిపార జూస్తుంటే, "నేను, వెనకింటి వదినగారి నమ్మాయ్. ఇప్పుడే ఫోంబెడ్డు మీంచి దిగొస్తున్నాను" అందామె.

"మీ ఇంట్లో ఫోంబెడ్డుందా !" ఆశ్చర్యంగా భ్రమరాంబ.

"మరే! మీకు గ్యాస్‌స్టవ్ వుందా!" వంటగదిలోకి తొంగిచూస్తూ, వెనకింటి వదినగారు.

"కూర్చోండి చెప్పకుందాం! ..."

"... ..."

"... ..."

ఆ రాత్రి - అర్ధరాత్రి మంచంమీంచి లేచికూర్చుంటే, "ఏమిటే వేళప్పుడు మెలుకువ వచ్చింది ?" అని అడిగాడు శ్రీహరిరావు.

"ఏమిటో నెదవమంచం. కాపురానికొచ్చిం దగ్గర్నుంచీ ఇదే! ఓ పక్కకుదరదు పాడు కుదరదు ..."

'ఏదోవుంది యవ్వారం' శ్రీహరిరావు మనసులో.

వింతసేపటికీ తిరిగి పడుకోకపోతే, "ఏమిటేకథ ?" అని అడిగాడు శ్రీహరిరావు.

"ఓడబల్‌కాట్టూ, ఫో బెడ్డు కొనరూ !" ముద్దుముద్దుగా గునుస్తూ భ్రమరాంబ.

"ఎవరింట్లో చూశావ్"

"వెనకింటి వదినగారింట్లో..."

"అప్పయ్యగారేం చేస్తుంటారు ?"

"బ్యాంకులో ఆఫీసరుట"

"చూడూ, ఆఫీసర్లు డబల్‌కాట్టూ, ఫోంబెడ్డుల మీదే పడుకోవాలన్న రూలేమైనా వుందేమోగాని, మనలాంటి గుమస్తాగాళ్ళకలాంటి రూల్సేమీ లేవు. పడుకో."

"మీదంతా చోద్యమండి! ఫోంబెడ్డుల మీద ఇవి ఆఫీసర్లకి మాత్రమే అని గాని రాసుంటుందేమిటి ?"

"మనల్ని ఏడిపిద్దామని వాళ్ళలా రాయరే! మనమే మన సొంత బుద్ధి జ్ఞానాలతో తెలుసుకోవాలి! అయినా ఈ మామూలు మంచం మీద పడుకుంటుంటేనే మనకి తెల్లారేదాకా మెలుకువ రాదు దగా! మళ్ళీ ఫోంబెడ్డు అదీ అంటే...నిదిమిదిగంటలకల్లా నాకు ఆఫీసు... నీకు వంటా..."

"నేను ఏదన్నమంటే మీరు తెగ్గోమంటమే తప్ప నేను కావాలంటే మీరెనాని దిస్తాడన్నారు ?!" మూతి ముడిచి, ముక్కు చీదుతూ.

అంటే అతిశయోక్తిలా వుంటుంది గాని, మళ్ళీ భ్రమరాంబ నిదరబోయింది శ్రీహరిరావు నిదరు డబల్‌కాట్టూ, ఫోంబెడ్డూ తెచ్చేకే! కో-ఆపరేటివ్ లోను ఆ విధంగా సద్వినియోగం అయింది.


మనుషులై పుట్టాక రకరకాల కోరికలు, ఆశలు, దురదలు వుంటాయి. అవి వ్యక్తుల్ని బట్టీ, వయస్సుని బట్టీ మారుతూ వుంటాయి. భోజనమే లేనివాడికి కడుపు నిండా భోజనం చేయాలని వుంటుంది. కడుపునిండా భోజనమున్న వాడికి మరేవో సుఖాల మీదకి మనసు లాగుతూ వుంటుంది. కొందరికి బాగా డబ్బు సంపాయించాలని వుంటుంది. కొందరికి డబ్బు బాగా ఖర్చు పెట్టాలని వుంటుంది. కొందరికి అప్పు కండూతి - ఇంకొందరికి కీర్తి కండూతి ఇలా విస్తారకాల దురదలు. దురదల్లోకెల్లా శ్రేష్టమైన దురద పక్కవాడి కంటే అధికులమనిపించుకోవాలనేది!


పక్కింటివాడు ఎలావున్నా మనం పచ్చగా వుండాలి. పక్కింటివాడు పచ్చగా వుంటే మనం ముదురు పచ్చగా వుండాలి. ఇదీ సూత్రం.

ఈ సూత్రం తనకు తెలిసో తెలియకో తనలో జీర్ణించుకుపోయిన భ్రమరాంబ, పక్కింటావిడ కొత్తరకం గాజు సామాను కొంటే అది చూచి, "మీరు కొంచెం సహకరిస్తే మన ఇంటిని ఆధునీకరణం చేద్దాం" అంది.

శ్రీహరిరావు గుండె గతుక్కుమనగా, "మరివ్వాళ్ళా మవ్వు చేసిందేమిటి ?" అని అమాయకంగా ప్రశ్నించాడు.

"ఈదశాబ్దంలో బతుకుతున్నారన్నమాటే





# ధర్మపథం

బులుసు వేంకటరమణయ్య

## సాత్త్విక ప్రాముఖ్యం

సత్త్వ - రజ - స్తమో గుణాలు మూడు - ఇవి సర్వ ప్రాణి సామాన్యాలు. దేవ - దానవ - మానవులనే భేదం లేదు. సత్త్వగుణం వున్న వారిని సాధువులని, అమాయకులని అంటారు. రజోగుణం ఉన్నవారు ఔద్ధత్యాన్ని చూపుతూ ఉంటారు. తమో గుణం అధికంగా ఉన్నవారు మూర్ఖత్వాన్ని వెల్లడిస్తూ ఉంటారు మన పెద్దలు సత్త్వగుణాన్ని అలవరుచుకోవాలనే ప్రబోధిస్తూ ఉండడం అందరూ ఎరుగుదురు.

ఆత్మరక్షణకు సత్త్వగుణం ఎంతగానో సహకరిస్తుంది. సాత్త్వికులను ఎదిరించే వారు ఉండరు. ఒకవేళ ఉన్నా చాలా తక్కువగానే ఉంటారు. రజస్తమో గుణాలు కలవారు సాత్త్వికుల వలె ఉండక ఇతరుల పై తిరగబడటం స్వాభావికం అందువల్ల వారిని వ్యతిరేకించేవారూ, అపకారం చేసేవారూ ఉండడంలో ఆశ్చర్యం లేదు

మనస్సు చంచలమైనది కొన్ని సందర్భాలలో అది ఉద్రేకానికి గురికావడం సహజం సత్త్వం ఉద్రేకాన్ని అదుపులో పెడుతుంది. సత్త్వగుణం నశిస్తే ఉద్రేకం కలుగుతుంది. ఉద్రేకం వల్ల బలహీనత ఎక్కువ అవుతుంది. అది అనారోగ్యానికి కారణమవుతుంది ఇలా సాత్త్విక స్వభావం క్షీణించటవల్ల మనో వైకల్యంతోపాటు శరీరారోగ్యం చెడుతుంది.

సత్త్వగుణం లోపించి రజస్తమోగుణాలు ప్రకోపించినప్పుడు, అనుకున్న పని కానప్పుడు విపరీత పరిణామాలు కలగడం జరగవచ్చు. మతిభ్రమ కలగవచ్చు ఉన్మాదావస్థకు దారి తీయవచ్చు. ఇట్టి స్థితిలో కొందరు ఆత్మహత్యకు కూడా పాల్పడిన సంఘటనలు కొన్ని కానవస్తున్నవి ఈ అంశాలను గమనించి రజస్తమో గుణాలకు లోను గాకుండా సత్త్వగుణాన్ని పెంపొందించుకొండం అన్నివిధాలా క్షేమం దానివల్ల తాను బాగుపడడమేకాక. ఇతరులకు మేలు చెయ్యడం సాధ్యమవుతుంది

---

గావి, మీవన్నీ గతశతాబ్దపు బుద్ధులు! కాలమెంత స్పీడుగా ముందుకెళ్తోంది? కాలంతోపాటు బ్రతకలేకపోయాక ఇంకెందుకు మనం బ్రతుకు బతికి, ఎక్కడో సమాధుల్లో జీవిస్తున్నట్టు!"

"ఔరా! భ్రమరం! చిన్నిమాటలు నేర్చావే కానివ్వు. నాకు అప్పుపుట్టే పరపతి ఇంకా కాస్తోకూస్తో మిగిలివుంది. ఈలోగా నీ ఆధునీకరణ పూర్తయితే, నేను 'మంచి మొగుడు' అన్న కీర్తి దక్కించుకుంటాను. లేదా ఆ తరువాత ఏం జరగాలనుందో అదే జరుగుతుంది" ఏడవకీ - నవ్వుకీ అందని అలౌకిక స్థాయినందుకున్న శ్రీహరిరావు కర్మ సిద్ధాంతాన్నాశ్రయించాడు.

"నేను మిమ్మల్ని కష్టపెడుతున్నట్టు గదూ! పోనీలెండి. ఇప్పటికి ఈ లొకాలిటీలో మనదే మోస్ట్ మోడర్న్‌హౌస్ అన్న పేరుంది. మనల్ని, మన ఇంటినిమాచి నలుగురూ అసూయతో అట్టుడికి పోతున్నారంటే మీరు నమ్మతారో లేదో! ఇదంతా ఎవరికోసం!" ఎఫెక్టివ్‌గా వుండాలని కాబోలు ఆఖరి రెండు మాటలూ మరో రెండుసార్లు అంది.

ఆ విధంగా భ్రమరాంబ ఇరుగుపొరుగు

### పరువు

మధ్య పరువుగా బ్రతుకుతున్న సందర్భంలో కుడిప్రక్కింటావిడ మారిపోయి అప్పలమ్మ వాళ్ళు క్రొత్తగా దిగేరు ఊరికే ... ఓ లారీడు సామానుతో సహాదిగేరు

నాలుగురోజులైనా పరువుగా బ్రతకనీకుండా అప్పలమ్మవాళ్ళు పై విధంగా దిగగానే దిగాలు పడిపోయింది భ్రమరాంబ.

సడన్‌గా ఆమె ఆరోగ్యం దెబ్బతినేసింది.

ఓ రోజు ఆమెకి కడుపులోమంట మరీ ఎక్కువగా వుంటే డాక్టరు దగ్గరకు తీసికెళ్ళాడు శ్రీహరిరావు

బాగా పరీక్షించేక డాక్టరమ్మ ప్రిస్క్రిప్షను మీద, "అప్పలమ్మవాళ్ళు కొనుక్కున్నగా దెజీ" వారి స్కీలు బీరువా 5 × 3' సైజు" అని రాసిచ్చింది. దాన్ని మూడుపూటలా ఇంట్లో వాడి, ఆమెకి ఒంట్లో ఎలావుందో వారం రోజుల తరువాత చెప్పమంది. మరీఎక్కువగా వుంటే 'ఇదిగూడ కొనివాడండి' అని మరో ప్రిస్క్రిప్షనుమీద "టు - ఇన్ - ఒన్, మర్ఫీవారిది" అని రాసిచ్చింది.

ఆవిడెవరో మంచి డాక్టరే! మందులు బాగానే పనిచేసి భ్రమరాంబకి నయమయ్యింది.


కాగపోతే, ఎరియర్స్, ఎకుములేటెడ్ పి యఫ్ లోనులు, కో ఆపరేటివ్ లోనులు, ఎల్. ఐ సి. లోనులు, బ్యాంకు పర్సనల్ లోనులు, పండగ అడ్వాన్సులు, అక్కడా ఇక్కడా చేబదుళ్ళు అన్నీ అయ్యాయి. 'ఇక మిగిలింది' ఒకే ఒక్కదారి!

* * *

ఆ రోజు సంతకం పెడుతూంటే, ఎన్నడూ లేంది శ్రీహరిరావు చేయి వణికింది. రెవిన్యూ స్టాంపుల మీద సంతకం పెట్టడం ఇదే ప్రథమమా! ... ఎన్నిసార్లు పెట్టలేదు గనక! జీతాలందుకునేటప్పుడు, డిపార్ట్‌మెంటు మంచి లోనులు, అడ్వాన్సులు పుచ్చుకునేటప్పుడు, ఎల్. ఐ. సి; కో-ఆపరేటివ్‌ల మంచి అమౌంటు లందుకున్నప్పుడు.

అయితే ఇది అలాంటిది కాదాయె!

కాబూలీవాడి ప్రామిసరీ నోటు మీద సంతకం నూటిరవై శాతం వడ్డీ, తీసుకుంటున్నది వెయ్యే అయినా సంతకం పెడుతున్నది రెండువేలకి!...



# డాక్టర్ సలహాలు

డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

**కె. వి. కలియంబాకం**

రెండు సంవత్సరముల క్రితం కంటియందలి నల్లగుడ్డుయందు చిన్న తెల్లని మచ్చఏర్పడి నది. ఇప్పుడు ఆ మచ్చ కొంచెము పెద్దదయి నది. నాకు చాలా ఆందోళనగా ఉన్నది. నివారణోపాయము తెలుప ప్రార్థన.

ఈ తెల్లని మచ్చలను ల్యూకోమా అని అంటారు. ఈ తెల్ల మచ్చ కనుపాపకి అడ్డం కానంతవరకూ ఏ విధమైన ప్రమాదమూ ఉండదు. పూర్తిగా కనుపాప మూసుకుపోవటం జరిగితే అది మందులకి సాధ్యంకానప్పుడు కార్నియల్ గ్రాఫ్టింగ్ చేయువచ్చును.

కనుపాప భాగానికి కొద్ది మాత్రంగా ఈ మచ్చ అడ్డుతగులుతూ ఉంటే డైలెటేషన్ చేసి తాత్కాలికంగా చూపు మామూలుగా ఉండే టట్లు చేయువచ్చును.

చూపుకి ఏ అవరోధమూ లేనప్పుడు ఆందోళన పడటం అనవసరం.

**కె. వి. ఆర్. ఆర్. – కొత్తపేట**

మా అబ్బాయి వయస్సు 5 సం.లు. పుట్టుకతోనే రెండు పాదములు వంకరగా ఉన్నాయి. మోకాళ్ళు మాత్రమే సన్నముగా ఉంటాయి. పాదముల వంకరకు ఆపరేషన్ చేయించినాము. ఏ మాత్రము వంపులుతగ్గలేదు. పాదములు వంకరగా ఉండి మోకాళ్ళు సన్నముగ ఉండుటకు కారణమేమిటి ? దీనికి ఏమి చేయవలెను? వెన్నెముక మీద గోళీకాయంత కాయ వుండి మూత్రము చుక్కలుచుక్కలుగా రోజంతా పోస్తు ఉండేవాడు. ఆ కాయకు ఆపరేషన్ చేయించాము. అయినా మూత్రము చుక్కలు, చుక్కలుగా పోయుట తగ్గలేదు. మూత్రము ఈ విధముగా పోయుటకు కారణమేమిటి ? దీనికి చికిత్స ఏమిటి ?

ఈ లక్షణం మెనింగో మైలోసీల్ అనే రోగాన్ని సూచిస్తున్నది. వెన్ను పాము పైన గల పొరలు వెన్నెముకలో ఉన్న ఖాళీ ద్వారా బయటకి ఉబ్బటమే ఈ రోగం. ఈ కాయవంటి బాగంలో వెన్నుపాములో వచ్చే నరాలు కూడా ఉండటంవల్ల అవి ప్రేరేపింప బడటం జరిగి చుక్కలుచుక్కలుగా మూత్ర విసర్జన జరుగుతుంది. దీనికి అసలు కారణం "స్పైనా బైఫిడా." దీనికి శస్త్ర చికిత్స చేయవలసి ఉంటుంది.

**ఆర్ ఆర్ ఆర్ - చీరాల**

గత నాలుగు సంవత్సరాలుగా ఫైలేరియల్ హైడ్రో సీల్ వలన బాధపడుచున్నాను. ఇక్కడ డాక్టరుని సంప్రదించి మందులు వాడినాను. ప్రయోజనము కన్పించలేదు. ఆపరేషన్‌తప్పక చెయ్యాలని చెప్పుచున్నారు. ఆపరేషన్‌కి భయపడి పూరుకున్నాను. ఇప్పుడు టెస్టికల్స్ మరింత పెద్దవగుచున్నవి.

హైడ్రోసీల్ నివారణకి శస్త్ర చికిత్స శ్రేష్టమయిన పద్ధతి. మందులవల్ల ఈ లక్షణం నయమవటం దాదాపు అసంభవం అనే చెప్పాలి.

ఆపరేషన్ చాలా తేలిక అయినదే ! భయపడటం అనవసరం. ఒక వారం, 10రోజుల ఆస్పత్రినుంచి వచ్చాక, విశ్రాంతి తీసుకొంటే సరిపోతుంది.

**ఒ. జి - తిరుపతి**

నా వయస్సు 23 సంవత్సరములు. ఒక సంవత్సరమునుండి అతి మూత్ర వ్యాధితో బాధ పడుతున్నాను. గంటకోసారి మూత్రం విసర్జించాల్సి ఉంటుంది. లేకపోతే పొత్తికడుపులో నెప్పి, మంటగ ఉంటుంది. దీనికి కారణమేమిటి? నివారణోపాయం తెలుప ప్రార్థన ?

అతిగా మూత్ర విసర్జన జరగడం వల్ల అది అతి మూత్ర వ్యాధేనని తీర్మానించకూడదు. మామూలుగా అతిమూత్రవ్యాధి అనగానే డయాబెటిస్ అని అందరూ అనుకొంటారు.

అతిగా మూత్ర విసర్జన ఎన్నో కారణాలవల్ల జరగవచ్చును, మూత్రకోశపు గోడలలోని కండరాలు అతిగా ప్రేరేపింపబడటం, నరాల బలహీనత, అతిగా ద్రవ పదార్థాలను తీసుకోవడం ముఖ్య కారణాలవుతాయి. అరుదుగా మెదడు క్రింది భాగంలో ఉన్న పిట్యూటరీ గ్రంథిలో ఒక భాగం అయిన పోస్టీరియర్ పిట్యూటరీ సరిగా పనిచేయకపోవడం వల్ల ఇలా జరిగే అవకాశం ఉంటుంది. రోగ నిర్ధారణని బట్టి చికిత్స నిర్ణయించవలసి ఉంటుంది. ●

## ప రు వు

**ప్రాణంకన్నా విలువైన పరువు పోతున్నప్పుడు ఇక చేసేదేముంది గనుక !**

**వెయ్యిరూపాయలూ అందుకొని వీధిలో కొచ్చాడు శ్రీహరిరావు.**

**అప్పుడు బాగా చీకటి పడింది.**

**మెయిన్ బజారులోంచి నడుస్తూంటే, రకరకాల షాపులు రంగు రంగు దీపాల కాంతుల్లో, జిగ్ జిగేల్ మంటూ, ఒక్కసారి లోపలికి రమ్మని, రాకపోతే నీ జన్మ వ్యర్థమనీ చెబుతున్నాయి.**

**'మిక్సర్' కోసం తెచ్చిన డబ్బు మరెందు కోసమో అయిపోగలదేమోనన్న శంకతో** అటూ ఇటూ చూడకుండా అర్జంటుగా ఇంటికేసి నడిచాడు శ్రీహరిరావు

ఇంటికెళ్ళేటప్పటికి ఇంటిముందు వాతావరణమంతా భయానకంగా వున్నట్టు కన్పించింది. ఎక్కడెక్కడి జనం అక్కడే వున్నారు.

ఏం అర్థంగాక అయోమయంగా ఇంట్లోకెళిన శ్రీహరిరావుని పట్టుకొని, "అప్పలమ్మ ఆత్మహత్య చేసుకుందండీ" అంటూ భోరుమని ఏడ్చింది భ్రమరాంబ

"ఆర్నెల్లయి ఇన్‌స్టాల్ మెంట్స్ కట్టక పోతే, ఫర్నిచరుషాపు వాడొచ్చి, ఇంట్లో సామానంతా బయట కీడ్చి. ఈ రోజు మధ్యాహ్నం నానా రభస చేసాడు అప్పలమ్మ వాళ్ళ ఆయన మీద చేయి గూడా చేసుకున్నాడు ఆ అవమానం భరించలేక అప్పలమ్మ ఈ అఘాయిత్యానికి ఒడికట్టింది" భ్రమరాంబ ఏడుస్తూనే చెప్పింది.

శ్రీహరిరావు గుండె నీరయిపోగా, మెల్లగా తెప్పరిల్లుకొని, "మిక్సర్ కొంటావని డబ్బు తెచ్చానే" అన్నాడు.

భ్రమరాంబ ఘొల్లుమని ఏడ్చేసి, "నన్ను క్షమించండి" అంటూ అతని పాదాల మీదకి జారిపోయింది. ●